# అంధులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- అన్ని కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు




8లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 8, మే 2024 | 8 పేజీలు




# కీలకం కానున్న అతివల ఓటింగ్

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మహిళా ఓటర్లే అధికం
- దృష్టి సారించిన రాజకీయ పక్షాలు
- అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించనున్న మహిళా ఓటర్లు

ప్రభాతవార్త, సూర్యాపేట : నేటి సమాజంలో మహిళలు పురుషులతో పాటు సమానంగా పోటీపడుతున్నారు. వివిధ రంగాలలో తమదే పై చేయిగా ఉంటున్నారు. ఉద్యోగ, రాజకీయ, ఉపాధి తదితర రంగాలలో ముందు వరుసలో నిలిచారు. 33 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో మహిళలు ఉపయోగించుకుంటూ పురోభివృద్ధి సాధిస్తున్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో సైతం తాము తక్కువేమి కాదంటున్నారు. ముఖ్యంగా రాజకీయ, ఉద్యోగాలలో పురుషుల కంటే ముందు వరుసలో మహిళలు నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో మహిళా ఓటర్లు కీలక పాత్ర పోషించనున్నారు. అభ్యర్థుల గెలుపు ఓటములను అతివలు నిర్ణయించనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని భువనగిరి, నల్లగొండ లోక్‌సభ స్థానాల పరిధిలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. దీంతో వివిధ రాజకీయ పక్షాల అభ్యర్థులు మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అధికారులు కూడా చర్యలు చేపట్టారు. తీవ్ర ఎండల నేపద్యంలో కేంద్ర ఎనిననకల సంఘం ఒక గంట సమయాన్ని పోలింగ్ సందర్భంగా పెంచిన విషయం తెలిసిందే. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.

2వ పేజీలో...

### ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాలను

## తుంగలో తొక్కుతున్న రియాల్టర్లు

- యథేచ్ఛగా కొనసాగుతున్న రిజిస్ట్రేషన్లు
- నిట్ట నిలువునా మోసపోతున్న పేద, మధ్యతరగతి ప్రజానీకం
- వేడుక చూస్తున్న అధికార యంత్రాంగం

గుండాల ప్రభాతవార్త: సాక్షాత్తు ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాలను తుంగలో తొక్కుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని నిట్ట నిలువునా దోచుకుంటున్నారు. వాస్తవంగా ఫామ్ ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్ల నిర్వహిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెవెన్యూ, సబ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను మచ్చిక చేసుకొని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కడమే కాకుండా ఏకంగా రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ అరవింద్ కుమార్ జారీ చేసిన ఉత్తర్వులను బేఖాతర్ చేయడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టడంతో పాటు అమాయక ప్రజలకు ఫామ్ లాండ్స్ ముసుగులో వెంచర్లు నిర్వహిస్తూ పాటను అంటగడుతున్న సంఘటనలు ఆలస్యంగా గుండాల మండలంలోని మరీపడిగ, వెల్మజాల, అనంతారం గ్రామాలతోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆత్మకూరు, మోటకొండూరు, ఆలేరు, యాదగిరిగుట్ట తదితర మండలాల పరిసరాల గ్రామాల్లో వెలుగులోకి వస్తూనే ఉన్నాయి..

2లో...





## యాదాద్రిలో భారీ ఈదర గాలులతో కూడిన వర్షం

వివరాలు 8 పేజీలో...

### గ్రామపంచాయతీలకు వచ్చే నిధులన్నీ

## కేంద్ర ప్రభుత్వ నిధులే ..



- మహిళలకు 30 శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వం బీజేపీ
- వడ్ల బస్తాకు రూ.500 బోనస్ ఇస్తా అని మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్
- రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అటకెక్కాయి
- రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ
- ముచ్చటగా మూడోసారి నరేంద్రమోదీ ప్రధాని కావడం ఖాయం
- రాజస్తాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ

2 లో..

# కీలకం కానున్న అతివల ఓటింగ్

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పక్షాల నాయకులు మహిళా ఓటర్ల పై దృష్టి సారించి నూరు శాతం ఓటింగ్ జరిగేలా ప్రణాళిక బద్దంగా చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఇంటింటి ప్రచారము నిర్వహిస్తున్న అభ్యర్థులు, పార్టీ శ్రేణులు మహిళలను కలిసి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్న సంగతి తెలిసిందే. మహిళా ఓటింగ్ తగ్గకుండా ఒకవైపు అధికారులు, మరోవైపు వివిధ పార్టీల నాయకులు చర్యలు తీసుకుంటున్నారు. పోలింగ్ శాతం తగ్గితే ఫలితాల పై ప్రభావం చూపనందున ముందు జాగ్రత్త పడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాలలో అధికారులతో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ పోలింగ్ శాతం పెంపుకై సూచనలు, సలహాలు ఇస్తున్న సంగతి తెలిసిందే. కేంద్ర ఎన్నికల సంఘం కూడా పోలింగ్ శాతం తగ్గకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. భువనగిరి, నల్లగొండ లోక్‌సభ స్థానాల పరిధిలో 35,17,658 మంది ఓటర్లు ఉన్నారు. మహిళా ఓటర్లు 17,80,788 మంది ఉన్నారు. నల్లగొండ లోక్‌సభ పరిధిలో 17,18,954 మంది ఓటర్ల గాను మహిళా ఓటర్లు 8,76,538 ఉన్నారు. భువనగిరి లోక్‌సభ పరిధిలో 17,98,704 ఓట్ల గాను 9,04,250 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్‌లో మహిళా ఓటర్లు కీలకం కావడంతో రాజకీయ పక్షాలు పూర్తిస్థాయి పోలింగ్ జరిగేలా దృష్టి సారించారు. నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలోని దేవరకొండ నియోజకవర్గంలో 1,30,241 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో 1,24,422 మంది ఉన్నారు. కోదాడ నియోజకవర్గంలో 1,25,889 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. హుజుర్‌నగర్ నియోజకవర్గంలో 1,28,692 మంది ఉన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో 1,27,109 మది మహిళా ఓటర్లు ఉన్నారు. భువనగిరి లోక్‌సభ స్థానం పరిదిలో ఆలేరు నియోజకవర్గంలో 1,17,497 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. భువనగిరి 1,11,358 మంది, తుంగతుర్తి నియోజకవర్గంలో 1,29,752 మంది, నకిరేకల్ నియోజకవర్గంలో 1,27,625 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మునుగోడు నియోజకవర్గంలో 1,28,513 మంది, ఐబ్రహీంపటననం నియోజకవర్గంలో 1,67,298 మంది, జనగామ నియోజకవర్గంలో 1,22,207 మంది మహిళ్ళా ఓటర్లు ఉన్నారు. ఎన్నికల ప్రచారానికి మరో నాలుగు రోజులు సమయం ఉండడంతో వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని మరింత మనం చేశారు. కార్నర్ మీటింగులు నిర్వహిస్తున్నారు. ఆయా పార్టీల అగ్ర నేతలతో సమావేశాలను, బహిరంగ సభలను నిర్వహిస్తున్నారు. మరోవైపు ఇంటింటి ప్రచారం కొనసాగుతుంది. ఇది ఇలాల ఉండగా యాసంగి సీజన్‌కు సంబందధించి రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో ప్రభుత్వము నిధులను రైతుల ఖాతల్లో జమ చేస్తుంది. ఐదు ఎకరాలకు పై ఉన్న వారి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమవుతున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ నెల 6 నుండి రైతుల ఖాతాల్లో జమవుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. తాము చేసిన పోరాట ఫలితంగానే ప్రభుత్వము రైతుబంధు నధులను మంజూరు చేసిందని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు రైతుల ఖాతాల్లో పైకము జమ అవుతుండడంతో కాంగ్రెస్‌కు ప్లస్ అవుతుందా వేచి చూడాలి. ఆగస్టు 15 తర్వాత 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటటించిన నేపథ్యంలో ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కొంత మేరకు ప్రయోజనం కలగనుంది. కాంగ్రెస్ అభ్యర్థులు ఒకవైపు రాష్ట్ర మేనిఫెస్టోను, మరోవైపు జాతీయ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో తెలియజేస్తూ లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారు.

# గ్రామపంచాయతీలకు వచ్చే నిధులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులే ..



**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** రాష్ట్రాలలో గ్రామపంచాయతీలకు వచ్చే నిధులన్ని కేంద్ర ప్రభుత్వ నిధులే .. ఆ నిధులను సద్వినియోగం చేసుకుంటూ వేరే పార్టీలు మేము నిధులు కేటాయిస్తున్నామని మాయమాటలు చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ అన్నారు. కోదాడ పట్టణంలోని బీజేపీ జన జాతర సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, చౌడ శ్రీనివాసరెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, మల్లెబోయిన అంజి యాదవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భజన్‌లాల్‌శర్మ మాట్లాడుతూ ... గత పది సంవత్సరాల నుంచి కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కానీ, ఉగ్రవాదుల అరాచకాలు గాని జరగట్లేదంటే కేవలం నరేంద్రమోడీ నాయకత్వం అని అన్నారు. రాష్ట్రాలలో గ్రామాలు అబివృద్ధి చెందుతున్నాయి అంటే కేంద్ర ప్రభుత్వం నిధులే కారణమని ఆయన అన్నారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ వారికి ఈ సభ వేదికగా నేను చెప్పేది ఒక్కటే నరేంద్రమోడీ రాజ్యాంగ బద్ధంగా పరిపాలన చేస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అటకెక్కినాయని, రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని, అయినా సరే పట్టించుకోకుండా వారికి ఓట్లే ముఖ్యం అనుకుంటూ ప్రచారాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అనంతరం బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ.2500లు ఇస్తానని ఇవ్వకుండా మహిళలను మోసం చేసిందని అన్నారు. కౌలు రైతులకు పైసలు ఇస్తా అని రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు నన్ను నల్గొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా గెలిపిస్తే హైద్రాబాద్ టూ విజయవాడ ఫాస్ట్ ట్రైన్ రైలు మార్గం నరేంద్రమోడీ నాయకత్వంలో వేయిస్తానని అన్నారు. కేంద్రంలో బీజేపీకు 400ల సీట్లతో మూడోసారి నరేంద్రమోడీ ప్రధానమంత్రి అవుతాడని అన్నారు. హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గం కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చికోటి ప్రవీణ్‌కుమార్, కనగాల నారాయణ, శ్రీలతరెడ్డి, బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, యాద రమేష్, కోట కొమ్ముల భాగ్యమ్మ పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న రియాల్టర్లు



మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా ఫామ్ లాండ్స్ నిర్వహించే వెంచర్ నిర్వహకులు కనీసం 20 కుంటలకు తగ్గకుండా భూములను రిజిస్ట్రేషన్ చేసుకుంటే తప్ప పట్టాల మార్పిడి చెయ్యొద్దంటూ సాక్షాత్తు ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ మెమో నెంబర్ 24 61/పిఎల్‌జి 111/2020న ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేశారు. వాస్తవంగా రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు రెండు వేల స్క్వేర్ మీటర్స్‌కు తక్కువ భూమి కలిగిన భూములను పట్టాల మార్పిడి చేయొద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ గుండాల మండలంలో సదరు నిబంధనలను తుంగలో తొక్కుతూ గుంటల చొప్పున తహసిల్దార్ కార్యాలయాల్లో పట్టాల మార్పిడి యదేచ్ఛగా గత కొంతకాలంగా కొనసాగుతూనే ఉంది. కాగా వ్యవసాయ భూములను వ్యవసాయ యేతర భూములుగా మార్చుకున్న భూములను కొద్ది రోజుల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులే తిరిగి నాలా కన్వర్షన్ చేసుకొని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేసే అధికారులను మచ్చిక చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారులు మూడు పూలు ఆరు కాయలుగా తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అమాయక పేద, మధ్యతరగతి ప్రజలను నట్టేట ముంచడమే కాకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఫామ్ లాండ్స్ ముసుగులో మండలంలోని మరీ పడగ, వెల్మజాల, అనంతారం తదితర గ్రామాలతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అనేక గ్రామాల్లో సాక్షాత్తు రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రెటరీ జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వులను తుంగలో తొక్కుతూ ప్రభుతావనికి చెందాల్సిన ఆదాయాన్ని రియల్టార్లు భారీగా గండి కొడుతున్నట్లు బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని వెల్మజాల గ్రామంలో సర్వే నెంబర్ 152, 153, 159లో జరిగిన పట్టాల మార్పిడి రిజిస్ట్రేన్‌ల పర్వాన్ని జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక విచారణ జరిపిస్తే అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇదే కోవలో మరిపడగ గ్రామంలో సర్వేనెంబర్ 121, 122, 123, 124, 125, 126, 127 సర్వే నెబర్‌లతో పాటు 144, 149లో ధరణి రిజిస్ట్రేషన్‌ల ద్వారా జరిగిన పట్టాల మార్పిడిపై సమగ్ర విచారణ జరిపిస్తే ఈ ప్రాంతంలో అమాయక ప్రజలకు ఏ మేరకు కుచ్చుటోపి పెడుతున్నారో ఇట్టేబట్టబయలు కానున్నది. కాగా మరిపడిగా గ్రామంలో ఫామ్ లాండ్స్ ముసుగులు అనధికారక వెంచర్లు నర్వహించడంతోపాటు అమాయక ప్రజలకు మాయ మాటలు చెప్పి లక్షల రూపాయలను ముక్కు పిండి వసూలు చేయడమే కాకుండా సదరు వెంచర్లలో భూములు కొనే ముందు ఉన్న రహదారులను ఆనవాలు లేకుండా చెరిపి వేయడమే కాకుండా సదరు వెంచర్ నిర్వాహకులు బోర్డులను తిప్పేశారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కడమే కాకుండా తరచూ బోర్డులను తిప్పేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారుల నిర్వాహకులపై సమగ్ర విచారణ జరిపించాలని, ఇటీవల జిల్లా కలక్టర్ జిల్లా పంచాయతీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో రియల్ ఎస్టేట్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.












# సర్వే చేసి చెరువును కాపాడాలని వినతిపత్రం

అనంతగిరి, ప్రభాతవార్త :

కంచె చేను మేస్తే కాచేదెవరు అన్న సామెతను గుర్తు చేస్తూ మండల పరిధిలోని వాయిలసింగవరం ఊర చెరువును ఆక్రమించుకుంటున్న సంఘటన చోటుచేసుకుంది. దీనిపై సమగ్ర విచారణ జరిపించి ఎఫ్‌టీఎల్ సర్వే నిర్వహించి ఊర చెరువును కాపాడాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావును గ్రామానికి చెందిన యువకులు వినతిపత్రాన్ని అందజేశారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన 350 మత్స్యకారుల కుటుంబాలు చెరువుపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నాయి. జీవనాధారమైన చెరువును చెరువు శిఖం దగ్గరలో ఉన్న రైతులు ఆక్రమించుకుంటున్నారని ఎఫ్టీఎల్ సర్వే ద్వారా చెరువులు సర్వే చేయించి రాళ్ళను ఏర్పాటు చేయాలని కాపాడాలని వినతిపత్రంలో కోరారు. ఈ చెరువు ద్వారా సుమారు నాలుగు గ్రామాల రైతులకు సంబంధించిన సుమారు 1500 ఎకరాల పంట పొలాలు ఆధారపడి ఉన్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. జీవనాధారమైన చెరువును రైతులు ఆక్రమించుకోవడం వల్ల చెరువు విస్తీర్ణం తగ్గిపోతుందని, దీని వలన మత్స్యకారులు జీవనోపాధిని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. గతంలో వాయిలసింగారం చెరువు రిజర్వాయర్ అని ఈ రిజర్వాయర్ ద్వారా సుమారు కోదాడ నియోజకవర్గంలోని 40 గ్రామాలకు నీటి సౌకర్యాన్ని ప్రభుత్వం



కల్పించిందని, ఇలాంటి చెరువు వాతావరణ పరిస్థితి దృష్ట్యా నీళ్ళు లేకుండా పోవడంతో చెరువు శిఖం దగ్గరలో ఉన్న రైతులు తమ భూముల్లో చెరువులతో కలుపుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెరువు సర్వే చేసి చెరువులు కాపాడడమే కాకుండా మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపాలని కోరుతున్నారు. కలెక్టర్‌కు వినతిపత్రాన్ని సమర్పించిన వారిలో శీలం సైదులు, బుడిగ శ్రీకాంత్, కంటి వేణు తదితరులు ఉన్నారు.

# సేవే పరమావధిగా కొనసాగుతాం

–వాసవి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ ఇమ్మడి అనంత చక్రవర్తి

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** సేవే పరమావధిగా కొనసాగుతూ నిరంతరం వాసవి యూత్ క్లబ్ ద్వారా అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని వాసవి యూత్ ప్రెసిడెంట్ ఇమ్మడి అనంత చక్రవర్తి అన్నారు. మంగళవారం స్థానిక గుడి గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో వాసవి యూత్ క్లబ్ సభ్యుల ప్రమాణ స్వీకారంలో ప్రెసిడెంట్‌గా ఇమ్మడి అంనత చక్రవర్తి, సెక్రటరీగా డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, కోశాధికారిగా గుండు గుంట్ల నాగ అఖిల్లు ప్రమాణస్వీకారం చేసి మాట్లాడారు. వాసవి క్లబ్ పెద్దల ఆదేశాలను ఈ ప్రాంతంలో అనేక ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నందున ఇంజనీరింగన విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్‌లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత నెల రోజుల నుంచి బానుడు విపరీతమైన ఎండ వేడిమితో వాతావరణంలో మార్పులు రావడంతో కోదాడ పట్టణంలోని వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి వట్టివేర్ల మిశ్రమంతో కూడిన స్వచ్ఛమైన, మినరల్స్‌తో కూడిన మంచినీటిని చలివేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో వాసవిత క్లబ్ ఈ ప్రాంతంలో సేవలందియటానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మీనరసయ్య, జెగిని ప్రసాద్, పైడిమర్రి సతీష్, షేక్ శ్రీనివాసరావు, బెల్దే భరత్‌కుమార్, యాదవ్, కిరణ్, ఉప్పల నవీన్, వంగవీటి లోకేశ్వర్‌రావు, ఇమ్మడి రమేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# నేలరాలిన మామిడి కాయలు

నడిగూడెం,మే07, ప్రభాతవార్త :



రెండు రోజులుగా వీస్తున్న ఈదురుగాలులకు మండలంలోని వివిధ గ్రామాలలో మామిడి కాయలు నేలరాలాయి. రామాపురం, నడిగూడెం, చెన్నకేశవాపురం, కరివిరాల, రత్నవరం, శ్రీరంగాపురం, తెల్లబెల్లి తదితర గ్రామాలలో మామిడి కాయలు నేలరాలడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి మామిడి తోటలను సాగుచేయగా ఈదురు గాలులకు కోలుకోలేని దెబ్బ తగిలిందని, మామిడి తోటల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కూడా వీచిన ఈదురుగాలులకు పలు చోట్ల చెట్లకొమ్మలు విరిగి పడ్డాయి. ఇండ్లపై రేకులు లేచిపడ్డాయి. ఉద్యానవన శాఖ అధికారులు మామిడి తోటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.

# రైతాంగాన్ని ఆదుకుని వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాలి

అనంతగిరి, ప్రభాతవార్త :

ఆది, సోమవారాలలో వచ్చిన అకాల ఈదురుగాలులు, వర్షాల కారణంగా రైతాంగం పరిస్థితి మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా దయనీయంగా తయారైందని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. ఓ పక్క వర్షాల వలన కళ్ళాలు, ఐకేపీ కేంద్రాలు, మార్కెట్‌లలో ఉన్న ధాన్యం తడిసి పోగా, మరోపక్క ఈదురుగాలుల వల్ల మామిడికాయలు రాలిపోయి రైతులకు తీవ్ర నష్టం కలిగిందని తెలిపారు. ఈ యాసంగిలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట దిగుబడి తగ్గిందని, ఇప్పుడు కురిసిన అకాల వర్షాల వలన ఆ పండిన అరకొర ధాన్యం తడిసిందని అన్నారు. ధాన్యం తడిసి రంగు మారిందని, మొలకలు వచ్చాయని కొర్రీలు పెట్టకుండా ప్రతి ధాన్యపు గింజను మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతాంగాన్ని నష్టపోకుండా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈదురుగాలులతో నేలరాలిన మామిడికాయల్ని చూసి లభోదిభోమని రైతాంగం రోధిస్తున్నా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ నేటికి తోటలను సందర్శించడం, నష్టాన్ని అంచనా వేయకపోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వం తక్షణమే అంచనా వేసి నష్టపరిహారాన్ని చెల్లించి రైతాంగాన్ని ఆదుకుని వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్

మునగాల ప్రభాతవార్త:

పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ ఆంజనేయులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఓటింగ్ సమయంలో అసౌకర్యం అవంతరాలు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఆర్ఐ రామారావు పాల్గొన్నారు.



# వడదెబ్బ తగిలిన వ్యక్తి మృతి

మునగాల ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన తొండల సత్యం(53) మంగళవారం తెల్లవారు జామున వడదెబ్బ తగిలి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. రోజు మాదిరిగానే సుతారి పనికి వెళ్ళిన సత్యం సాయంత్రం ఇంటికి వచ్చి ఎండలో పనిచేయడంతో బాగా నీరసంగా ఉంది అని చెప్పి స్నానం చేసి పడుకున్నాడని తెల్లవారు జామున 4 గంటల సమయంలో లేచి చూడగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

# ఎక్సైజ్ విస్తృత దాడులు

– 21 లీటర్ల నాటుసారా, 50 కిలోల బెల్లం పట్టివేత

– మూడు ద్విచక్ర వాహనాలు సీజ్

– 4 కేసులు నమోదు





**హుజూర్‌నగర్‌టౌన్ మే 7 ప్రభాతవార్త** ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా సారా నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్ చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది నియోజకవర్గంలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. కొత్తదొనబండ గ్రామానికి చెందిన బానోతు బాలు అనే వ్యక్తి తన బజాజ్ డిస్కవర్ ద్విచ క్ర వాహనంపై 8 లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా పట్టుకొని బైక్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ నాగార్జున్‌రెడ్డి మంగళవారం తెలిపారు. అలాగే వెల్లటూరు గ్రామానికి చెందిన దాసు నర్సమ్మ 8 లీటర్ల సారా టివిఎస్ వాహనంపై తరలిస్తుండగా పట్టుకొని వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సాధుతండాకు చెందిన ధరావత్ లింగ, ధరావత్ రంగమ్మ తమ ద్విచక్ర వాహనమైన హోండా షైన్‌పై 5 లీటర్ల సారా, మరియు 50 కేజీల బెల్లంను తరలిస్తుండగాపట్టుకొని వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే గతంలో వివిధ కేసుల్లో ఉన్న 22 మంది పాత ముద్దాయిలను తహసిల్దార్ల ముందు బైండోవర్ చేయడం జరిగిందని సిఐ తెలిపారు. ఇట్టి దాడుల్లో ఎస్ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, దివ్య, వెన్నెల, గోవర్ధన్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# వందే భారత్ రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



వందే భారత్ రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి భువనగిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి, పగిడిపల్లి మధ్య 238/11-30 మైలురాయి వద్ద సోమవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని యువకుడు వందే భారత్ రైలు కింద పడి మృతి చెందాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. మృతుడు బ్లూ, ఎల్లో కలర్ లైన్ షర్ట్ ధరించి, ఎరుపు రంగు గల వ్యక్తి సుమారు 35 సంవత్సరాలు ఉంటాయని, ఆచూకీ తెలిసినవారు 8712568454 ఈ నెంబర్‌కు సంప్రదించాలని రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్.సత్యనారాయణ తెలిపారు.

# అకాల వర్షంతో తడిసి ముద్దైన వరి ధాన్యం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మంగళవారం అకాల వర్షం కురిసి వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాలలో మందకొడిగా కాంటాలు పెట్టడంతో ధాన్యం పోసి 20 రోజులు గడుస్తున్న కాంటాలు పెట్టడం లేదని రైతులు ఆపోతున్నారు. వాతావరణ పరిస్థితులు వాతావరణ కేంద్రం 6 నుండి 9 వరకు వర్షాలు ఉన్నాయని తెలిపింది. కొనుగోలు కేంద్రాలలో మందకోడిగా సాగుతూనాయని రైతులంటున్నారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు పెట్టించాలని రైతులంటున్నారు.

## పోలింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

### పోలింగ్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**భువనగిరి ప్రభాతవార్త:** పోలింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన వివిధ విభాగాలకు చెందిన నోడల్ అధికారులతో సమావేశమై పోలింగ్ ముందు, పోలింగ్ రోజున చేపట్టే విధుల పట్ల సమీక్షిస్తూ రిపోర్టులను సకాలంలో సమర్పించాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన మార్క్డ్ కాపీలు సిద్ధం చేయాలని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం యంత్రాలు, సిబ్బంది కోసం బస్సులను సిద్ధం చేయాలని, అసెంబ్లీ సెగ్మెంట్ ప్రకారం కేటాయించిన వాహనాలకు జీపీఎస్ ట్యాగింగ్ నిర్వహించాలని, సాక్షం యాప్ ద్వారా వీల్ చైర్స్, ట్రాన్స్పోర్టు, తదితర అవసరాలకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగ ఓటర్లకు వసతులు కల్పించాలని తెలిపారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో ఆశా, వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, కనీస మందులు ఏర్పాటు చేయాలని, మెడికల్ సిబ్బంది నియామకం ప్లాన్ ప్రకారం నిర్వహించాలని, భువనగిరి ఆరోరా కాలేజీలో, ఆలేరు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటయ్యే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో 12వ తేదీ ఉదయం నుండి 13వ తేదీ రాత్రి వరకు మెడికల్ శిబిరాలు, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ కేంద్రాలలో నీడ కోసం టెంట్స్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు మొదలైన కనీస వసతులు తప్పనిసరిగా ఉండాలని, పోలింగ్ ముందు రోజు రాత్రి పోలింగ్ రోజున పోలింగ్ సిబ్బందికి టిఫిన్, భోజనం, వసతులు కల్పించాలని సూచించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్‌కు 72 గంటల ముందు నుండి చేయవలసిన పనులను పకడ్బందీగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్లు పగలకొట్టి విలువైన కాపర్ కోర్ అపహరణ



**పాలకవీడు మే 7 ప్రభాతవార్త**

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పగులకొట్టి, విలువైన కాపర్ కోర్‌ను దుండగులు అపహరించుకుపోయారు. ఈ ఘటన పాలకవీడు మండలపరిధిలోని సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రం నుండి నేరేడువర్ల వెళ్లే మార్గంలో ప్రధాన రహదారి వెంట రైతులకు సంబంధించిన వ్యవసాయ విద్యుత్ 25 కెవిఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పగులకొట్టి ఉండటాన్ని గుర్తించారు. ఏబి స్విచ్ బంద్ చేసి వైర్లు కత్తిరించి దిమ్మలపై నుండి విద్యుత్ ట్రాన్స్‌ఫార్లర్లన కింద పడవేసి వాటి లోపల ఉండే విలువైన సామాగ్రిని అపహరించుకు పోయినట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు, విద్యుత్ అధికారులకు సమాచారం అందించామన్నారు. ఆయా శాఖల అధికారులు ఘటనాస్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

## వడదెబ్బపై ప్రజల్లో అవగాహన కల్పించాలి - జిల్లా వైద్యాధికారి కోటాచలం



**గరిడేపల్లి, మే 7 ప్రభాతవార్త**

ప్రజల్లో ప్రతి ఒక్కరికి వడదెబ్బపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి కోటాచలం కోరారు. గరిడేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆశా కార్యకర్తలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది ప్రజలకు ఎండ వేడిమిని తట్టుకునేందుకు, వడదెబ్బపై అవగాహన కల్పించాలని కోరారు. వేసవి తాపం తగ్గేంతవరకు ఉదయం 10గంటల లోపు సాయంత్రం 5గంటల అనంతరం పనులు చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఇంటి వద్దనే ఓఆర్ఎస్ ద్రావణాన్ని తయారుచేసుకునే విధానాన్ని వివరించాలన్నారు. ప్రతిరోజు పలచటి మజ్జిగ, నిమ్మరసం తీసుకుంటే మంచిదని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి నరేష్, జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్యగౌడ్, సిహెచ్ఓ నర్సింహ, పిహెచ్ఎన్ ప్రమీల, సూపర్వైజర్ అంజయ్య, సోములమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిపై అవగాహన: ఏఎస్ఐ



**మునగాల ప్రభాతవార్త:** ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు మునగాల పోలీసు వారు నరసింహులగూడెం గ్రామంలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మునగాల పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఆధ్వర్యంలో మహిళల రక్షణపై పటిష్టంగా పని చేస్తున్నామని, గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా శాంతిభద్రతలకు ఆటంకం కలిగించకుండా పరిష్కారం చేసుకోవాలని, చట్టాలను చేతుల్లోకి తీసుకోకుండా వాటిని గౌరవించి పోలీస్ వారికి తెలియపరచాలని, ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సోషల్ మీడియాలో ఎవరినైనా ఉద్దేశించి అభ్యంతరకరమైన పోస్టులు పెట్టరాదని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని, యువత చెడు వ్యసనాల బారిన పడొద్దని తెలిపారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక, జానపద కార్యక్రమాలతో సామాజిక అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది కానిస్టేబుల్ శివ కోటేశ్వరరావు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, కృష్ణచారి, గురులింగం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గరిడేపల్లిలో ఈదురుగాలలు బీభత్సం





- చల్లబడిన వాతావరణం ... కురిసిన తేలికపాటి వర్షం
- పడిపోయిన కోళ్ల ఫాం షెడ్
- పలుచోట్ల లేచిపోయిన రేకులు
- తోటలలో రాలిపోయిన మామిడి కాయలు
- లక్షల రూపాయలు నష్టపోయిన రైతులు

**గరిడేపల్లి మే 7 ప్రభాతవార్త :** ప్రకృతి తలుచుకుంటే ఏదైనా సాధ్యమంటు ఒక్కసారిగా మారిపోయిన వాతావరణం సాక్ష్యంగా నిలుస్తుంది. గత నెల రోజులుగా మండుతున్న ఎండలతో సతమతమవుతున్న ప్రజలకు కేవలం అరగంటలో మారిపోయిన వాతావరణం ఊరట నిచ్చింది. గత వారం రోజులుగా ఎన్నడు లేనంతగా పగటి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న విషయం విదితమే. మరి వారం రోజుల నుంచి 11గంటల సమయం నుంచే ప్రజలు ఎండవేడిమికి తట్టుకోలేక ఇండ్లకే పరిమితమవుతున్నారు. ఎండకు తోడు ఉబ్బుతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మంగళవారం సాయంత్రం ఈదురుగాలులతో కురిసిన తేలికపాటి వర్షంతో ఒక్కసారిగా మండలంలో వాతావరణం మారిపోయింది. అప్పటివరకు నిప్పుల కొలిమిగా ఉన్న పరిస్థితి ఒక్కసారిగా చల్లబడిపోయింది. సోమవారం సాయంత్రం, మంగళవారం సాయంత్రం రెండురోజులు ఈదురగాలులు బీభత్సమే సృష్టించాయి. విపరీతంగా వచ్చిన గాలులతో జనం అతలాకుతలం అయ్యారు. కేవలం పదినిమిషాలు వీచిన ఈదుర గాలులతో ఎంతోమంది ఇండ్ల కప్పులు లేచిపోయాయి. అనేక గ్రామాలకు వెళ్లే రహదారుల వెంట ఉన్న చెట్లు కూలిపోయాయి. గారకుంట తండ గ్రామంలో సొంతంగా నిర్మించుకుంటున్న కోళ్లఫాం షెడ్ కూలిపోయింది. దీంతో గ్రామానికి చెందిన గుగులోతు నాగునాయక్ ఇంకా ప్రారంభించకుండానే షెడ్ కూలిపోవటంతో లక్షన్నర రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు నాగునాయక్ తెలిపారు. కల్మలచెర్వు గ్రామశివారులో ఉన్న రైతు దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డికి చెందిన మామిడి తోటలో కాయలన్నీ నేలరాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని మెయిన్‌రోడ్డు పక్కన ఏర్పాటు చేసుకునన చేపల మార్కెట్ షెడ్స్ కూలిపోయాయి. మండలంలోని మర్రికుంట, ఎర్రకుంట, మంగాపురం, గారకుంటతండతో పాటు అనేక గ్రామాల్లో ఉన్న మామిడి తోటల్లో మామిడి కాయలన్నీ రాలిపోయాయని బాధిత రైతులు తెలిపారు. ఈదుర గాలులతో నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు. నిన్నటివరకు విపరీతమైన వేసవితాపంతో ఇబ్బంది పడిన ప్రజలు ఇప్పుడు అనుకోకుండ వచ్చిన ఈదురగాలులతో చిన్నపాటి వర్షాలతో వాతవరణం చల్లపడినప్పటికి ప్రజలు మాత్రం ఇబ్బంది పడటమే కాకుండ రైతులు నష్టపోయారు.

## ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓటర్లు ఉచితాల పంపిణీ పై ప్రత్యేక నిఘా



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:**

ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి అని జిల్లా ఎస్పి చందనా దీప్తి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రభావితం చేసేందుకు నగదు, మద్యం, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తదితర ఉచితాల పంపిణీ ద్వారా ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం జిల్లా అంతటా విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ ఓటర్లను ఆకర్షించే వస్తువులు అక్రమ రవాణా కాకుండా దాదాపు ఇప్పటివరకు 4 కోట్ల 73 లక్షల ఎలక్ట్రానిక్ వస్తువులు, స్టీల్ సామాగ్రి, ఇతర వస్తువుల పట్టుబడి చేయడం జరిగిందని అన్నారు. ఎవరైన ఓటర్లను ప్రభావితం చేసే, నగదు, మద్యం, ఇతర వస్తువులతో ప్రలోభాలకు గురి చేస్తే సీ.విజిల్ ఆప్ ద్వారా గాని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఎవరైన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి ఓటర్లకు ప్రలోభాలకు గురి చేసి ఉచితాలు పంపిణీ చేస్తే సెక్షన్స్ 188, 171బి/171ఇఆర్/డబ్లు ఆఫ్ జిఎచ్‌యు ఐపిసి మరియు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 123 మరియు ఇతర సంబంధిత సెక్షన్ల కింద చర్యలు తీసుకోబడును.

# మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని అతి పురాతన మహిమాన్విత కోరిన కోర్కెలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి సందర్భంగా సోమవారం రాత్రి ప్రత్యేక విశేష పూజలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్చారణలు పూజలు నిర్వహించగా భక్తులు, పుణ్య దంపతులు, నారీ శక్తి సభ్యులు, విద్యార్థులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ట్రస్ట్, అభివృద్ధి సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు శివునికి త్రిధలంతో వివిధ రకాల పంచ అమృతాలు స్వామివారికి ప్రీతికరమైన ద్రవాలతో అభిషేకం చేశారు. నాల్ల శేఖర్ పద్మ పుణ్య దంపతులు పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమ విశిష్టతను ఆలయ అర్చక స్వాములు వివరించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ వేద ఆశీర్వచనం నిరవ్హించారు. ప్రసాద దాత మంచాల భద్రయ్య, కవిత దంపతులు కుటుంబ సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. ప్రతినెల మాస శివరాత్రి రోజున శ్రీ స్వామివారికి అభిషేక పూజలు భక్తులచే నిర్వహించబడతాయని నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో బల్ల



దామోదర్, నంగునూరు సోమయ్య, నాల్ల శేఖర్, పద్మ, కటకం ప్రణవి, లక్ష్మణ్, బిర్రు శ్రీను, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చక స్వాములు మహంత్ రామేశ్వర్ దాస్, డాక్టర్ భోగ జ్ఞానేందర్, రేపాక భాగ్యలక్ష్మి, రేపాక వైష్ణవి, ఆడెపు శేఖర్, డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, రంగ నిర్సంలు, రంగ పద్మ, పెద్ది సంతోషిని, కోనూరు బిక్షపతి, చామకూర అరుణ, ఉప్పల స్వప్న, ఉప్పల రమేష్, నారీశక్తి మహిళలు, చిన్నారులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అభిషేక పూజలో పాల్గొన్న నాళ్ల శేఖర్ పద్మ దంపతులకు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వేద ఆశీర్వదనం చేసి సత్కరించారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భజన

## ప్రసాద వితరణ చేసిన ఆరుట్ల వేణుగోపాల్ వనజ కుటుంబ సభ్యులు

రాజాపేట ప్రభాతవార్త:

కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూమికంగా అత్యంత భక్తీ శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. యాదగిరిగుట్టకు చెందిన ఆరుట్ల వేణుగోపాల్ వనజ పుణ్య దంపతులు దాత ప్రసాదం అందజేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు



చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, నంగునూరు సోమయ్య, నాల్ల శేఖర్, పద్మ, కటకం ప్రణవి, లక్ష్మణ్, బిర్రు శ్రీను, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చక స్వాములు మహంత్ రామేశ్వర్ దాస్, డాక్టర్ భోగ జ్ఞానేందర్, రేపాక భాగ్యలక్ష్మి, రేపాక వైష్ణవి, ఆడెపు శేఖర్, డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, రంగ నర్సింలు, రంగ పద్మ, పెద్ది సంతోషిని, కోనూరు బిక్షపతి, చామకూర అరుణ, ఉప్పల స్వప్న, ఉప్పల రమేష్, నారీశక్తి మహిళలు, చిన్నారులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల సమైక్య ఆధ్వర్యంలో ఓటరు అవగాహన చైతన్య కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల సమైక్య ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన, చైతన్య కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల మహిళలతో నిర్వహించారు. మండల సమైక్య ఆవరణలో మహిళలచే రంగోలి, ముగ్గులు వేసి అవగాహన కల్పించారు. మండల సమైక్య కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి సెర్ప్, సి విజిల్ యాప్, ఎలక్షన్ కోడ్ నిబంధనలు ఓటు వేయు విధానంపై సభ్యులందరికీ అవగాహన కల్పించారు. తుర్కపల్లి మెయిన్ చౌరస్తా కూడలి నందు సభ్యులందరికీ చేత మానవహారం నిర్వహించి వారి చేత ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. నిజాయితీగా ఓటేద్దాం-ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షులు కొన్నే మౌనిక, మండల ఏపీఎం యాదగిరి, సీసీలు గడిపే బాల నరసయ్య, కంబాల




పరశురాములు, అకౌంటెంట్ ఆపరేటర్లు పి.లక్ష్మి, షైన్, వివోఏలు, గ్రామ సమైక్య అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళలందరూ పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో బేగంపేట రచయిత భోగ హరినాధ్‌కు అభినందన సత్కారం

రాజాపేట ప్రభాతవార్త:

తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, కలా సూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు, తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన కవి గాయకుడు అనుముల ప్రభాకరాచారి కళా సూర్య ఆర్గనైజేషన్ 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రవీంద్ర భారతిలో ప్రత్యేక ఆహ్వానితులు, తెలుగు భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, డైరెక్టర్ సెంట్రల్ దూరదర్శన్ ఢిల్లీ అనంతపద్మ నాబారావు, తెలంగాణ మినిస్టర్ కార్పొరేటర్ ఆఫీసర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తెలంగాణ తల్లి రూపశిల్పి బివిఆర్ చారి, ప్రఖ్యాత సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞ శర్మ, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాగేశ్వరం, శంకరం ప్రత్యేక ఆహ్వానితులు కాగా, 75 సంవత్సరాల నిం డిన టువంటి ప్రముఖ కవి జా నువాద రామస్వామికి సనా ్మన మహోత్సవం చే పట ్టారు. సినీ సినీ గాన లప ారితో పాటు, 75 గురు కవులు, పండితులు, రచయి తలు, సినీ గాయకు లు,



సినీ నటులు, సినీ నిర్మాతలు, సినీ రచయితలు, 75గురికి, భారత వజ్రోత్సవ శుభవేళ అందించిన, అభినందన సత్కారాలు జరిగింది. అభినందన సత్కారాలు అందిన వారిలో రాజాపేట మండలం బేగంపేట రచయిత భోగ హరినాధన ఒకరు. ఉత్తమ ఉపాధ్యాయులు తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన కవి గాయకుడు కళా సూర్య ఆర్గనైజేషన్ అనుముల ప్రభాకకర్ చారి, సూర్య ఆర్గనైజేషన్ 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల పలువురు అభినందించారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు మే 7 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణ, వివిధ రకాల పు ష్పాలతో అలంకరణ, సహస్రనామ అర్చనలు, పారాయణములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన్న ప్రసాదవితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూ జలు ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమాలలో ఆలయ చైర ్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష ్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దేశ్‌ముఖ్ నాగలక్ష్మి మరణం బాధాకరం

## ఎమ్మెల్యే పద్మావతి

హుజూర్‌నగర్‌రూరల్ మే 7 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్ తల్లి నాగలక్ష్మి ఇటీవల మరణించారు. మంగళవారం ఆమె పెద్దకర్మ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కార్యక్రమానికి హాజరై నాగలక్ష్మి చి త్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. నాగలక్ష్మి మరణ ం బాధాకరమని.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్య క్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, దొంగల వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, సాంబయ్య, పలువురు నాయకులు, గ్రామస్థులుపాల్గొన్నారు.

# భైరవునిబండ అమ్మనబోల్ బస్సును సద్వినియోగం చేసుకోవాలి

శాలిగౌరారం ప్రభాతవార్త:

నకిరేకల్ నుంచి శాలిగౌరారం మండల కేంద్రం, భైరవునిబండ మీదుగా అమ్మనబోల్ వరకు నడిచే బస్సును మండల ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ డీఎం రాంమోహన్ రెడ్డి కోరారు. నల్గొండ డిపోకు చెందిన బస్సు ఉదయం 9-15, మధ్యాహ్నం 12-30కి నకిరేకల్ నుంచి బయలుదేరి శాలిగౌరారం, భైరవునిబండ మీదుగా అమ్మనబోల్‌కు చేరుకుంటుందని అన్నారు. తిరిగి అమ్మనబోల్‌లో ఉదయం 10-30కి మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి భైరవునిబంద, శాలిగౌరారం మీదుగా నకిరేకల్‌కు చేరుకుంటుందని రాంమోహన్ రెడ్డి తెలిపారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే కుంభం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

చొక్లా తండా గుర్రాల దండి గ్రామానికి చెందిన వినోద్ కుమార్ భువనగిరి పట్టణంలోని ఆర్బి నగర్ చౌరస్తాలో మూర్ఛ వ్యాధితో ద్విచక్ర వాహనం నుండి క్రింద పడిపోయాడు. ప్రచారంలో భాగంగా అక్కడికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బాధితున్ని వెంటనే తన సొంత వాహనంలో భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి చిన్న నాయక్‌ను కలిసి బాధితుని ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

# క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకాలు

హుజూర్‌నగర్‌రూరల్ మే 7 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మివేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి వా రికి పంచామృత అభిషేకాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, పూలదండలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, ఉపేందర్, అధిక సంఖ్ యలో భక్తులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దయిన ధాన్యం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలో మంగళవారం సాయంత్రం ఆకస్మిక ఈదురుగాలుల భారీ వర్షంతో రాజాపేట మండలంలోని పలు గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యం కుప్పలు తడిసి ముద్దయిపోయాయి. సుమారు గంటకుపైగా ఈదురు గాలుల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం భారీగా పడడంతో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యం కుప్పలు నీటిలో తేలాడాయి. అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లను కొందరు రైతులు ధాన్యం కుప్పలపై వేయగా



మరికొందరు రైతులు కళ్ళముందే తడిసిపోతున్న ధాన్యాన్ని చూసి ఆందోళన చెందారు. మండలంలో 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా అన్ని కేంద్రాలలో పరిస్థితి ఇలాగే ఉంది. ఈ విషయంపై రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మే 7 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలుచెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారా యణచారు ్యలు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెంచికల్‌దిన్నె గ్రామంలో కట్టడి ముట్టడి

నేరేడుచర్లటౌన్ మే 7 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దినె ్న గ్రామంలో నేరేడుచర్ల ఎస్‌ఐ రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కట ్టడి ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, గు ట్కా, మత్తు పదార్ధాలకు బానిసలు కావద్దని పిలుపునిచ్చారు. గ్రామంలో సరైన పత్రాలు లేని 30 మోటార్ సైకిళ్లను, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో హుజూర్‌నగర్ సర్కిల్‌లో నలుగురు ఎస్‌ఐలు, 15 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సభ స్థలాన్ని పరిశీలించిన బీజేపీ నేతలు

భువనగిరి ప్రభాతవార్త:



ఈనెల 9న యాదాద్రి జిల్లా రాయగిరిలో జరగబోయే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బహిరంగ సభకు సభా ప్రాంగణాన్ని ఎంపీ అభ్యర్ధి బూర నర్స య్య గౌడ్ పరిశీలించారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, ప్రధాన కార్యదర్శి మహేందర్ గుప్తా, నాయకులు పడాల శ్రీనివాస్, గూడూరు నారాయణరడెడ్డి, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



మేతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,

# ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు గడువు పెంచాలి

మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికలు జరగ నున్నం దున అయా ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఓటు వేసేందుకు గడువు ఈనెల 8 వరకు ఇచా ్చరనిఅ గడువును ఈనెల 10 వరకు పొడిగి ంచాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ కోరారు. మంగళవారం స్థానికం ్గాఅయన విలేకర్లతో మాట్లాడుతూ 8వ తేదిన ఉద్యోగులకు మూడవ విడత ఎన్నికల శిక్షణ ఉందని, దీంతో శిక్షణకు వెళ్లే ఉద్యోగులు ఓటువేసే అవకాశాన్ని కోల్పోతారన్నారు.మరో వైపు ఉద్యోగుల నివాస ప్రాంతం ఒక చోట ఓటు మరో చోట ఉండడంతో ఇక ఓటు ఎక్కడ ఉందో తెలియక అనేమంది ఉద్యోగులు ఓటు వేయలేకపోతున్నారు. ఈనెల 8,9 తేదీలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఉన్నందున ఈనెల 10 వరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు ఓటు వేసేఅవకాశం కల్పించాలని ఎన్నికల కమిషన్‌ను కోరారు. ఎన్నికల కమిషన్ వెంటనే చర్యలు తీసుకోని అదేశాలు జారీ చేయాలని కోరారు. లేని పక్షంలో పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే అవకాశం కోల్పోతారన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించి అర్థికసహాయం అందజేసిన ఎన్‌బిఆర్‌పౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ

మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామానికి చెందిన బన్నీ(19) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మంగళవారం ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్, మిర్యాలగూడ నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్ధార్థ స్థానిక నాయకులతో కలిసి బన్నీ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బన్నీ కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేల అర్థిక సహాయాన్ని అందజేశారు.అదే విధంగా దామరచర్ల మండలం కొత్తపేటతండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త రాజేందర్‌ను పరామర్శించారు. రాజేందర్ కుమారుడు ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందాడు. వారి వెంట పిస్కే ప్రసాద్, ఎంపిటిసి వీరనాయక్,సచిన్‌నాయక్, గ్రామశాఖ అధ్యక్షులుమట్టపల్లి చంద్రశేఖర్‌గౌడ్, దస్రునాయక్, తుమ్మల ఫణికుమార్, నాగునాయక్, అముౖనాయక్, హరినాయక్, జాన్యానాయక్‌లున్నారు.

# ఘనంగా అల్లూరి వర్ధంతి

నేరేడుచర్లటౌన్ మే 7 ప్రభాతవార్త

మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతిని పీడిఎస్‌యు, పీవైఎల్, ఐఎఫ్‌టియు, పీవోడబ్ల్యు ఆధ్వర్యంలో నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖి ల్‌కుమార్, ఐఎఫ్‌టియు జిల్ా ్ల అధ్యక్షులు సయ్యద్ హుస్సే న్, పివైఎల్, ఐఎఫ్‌టియు నాయకులు పిడమర్తి లింగన్న, పిఓడబ్ల్యు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు చందనబోయిన లక్ష్మి, వేమునూరి పావని, కోశాధికారి శ్యామల, ఉపాధ్యక్షులు బైరం నాగమ్మ, వేణు తదితరులు పాల్గొన్నారు.



# అద్దె లేదు, ఎలాంటి టాక్స్‌లు చెల్లించేది లేదు!

### -వేలాది రూపాయల వ్యాపారం
### -కిరాయి షాపుల ముందు తోపుడు బండ్లాట

పరకాల-ప్రభాతవార్త

పరకాల పట్టణంలో తోపుడు బండ్ల వారి ఆగడాలు మితిమీరిపోతున్నాయి.ప్రధాన రోడ్ల ప్రక్క పట్టా భూముల్లా తోపుడు బండ్ల పేరా చిన్నపాటి ఇంటి మాదిరిగా ఏర్పాటు చేసుకుని వేలాది రూపాయల వ్యాపారం నిర్వహించుకుంటున్నారు.వారు ఎవరికీ అద్దె చెల్లించే అక్కర లేదు.కరెంట్ బిల్లు కట్టాల్సిన పని లేదు.ఎలాంటి టాక్స్‌లు చెల్లించ అక్కర లేదు.తమ తోపుడు బండ్ల ప్రాంతంలోనే కొందరు కూలర్లు పెట్టుకుని ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు.ఈ తతంగమంతా పోలీసులు, మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి అధికారుల కండ్ల ముందు కొనసాగుతున్నా పట్టింపు లేకుండా ఉన్నారు.ఆ తోపుడు బండ్ల వల్ల ఏడాదికి లక్షలాది రూపాయలు అడ్వాన్స్ ఇచ్చి,నెలనెలా అద్దె చెల్లించుకుంటూ షాపులు నిర్వహిస్తున్న వారు నానా అవస్థలు పడుతున్నారు.వారి వద్దకు వచ్చే కస్టమర్లు తమ వాహనాలను ఆయా షాపుల ముందు నిలిపే అవకాశం ఉండదు.అక్కడ ఉన్న తోపుడు బండి ముందు నిలిపితే ఇక్కడ నుంచి తియ్



అంటూ కయ్ మంటారు.దీంతో లక్షలాది రూపాయలు చెల్లించి,అద్దెకు ఉంటున్న వ్యాపారులు నష్టాలకు గురి అవుతూ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో తోపుడు బండ్ల వారిని పశువుల సంత ప్రాంతంలో నిర్వహించుకోవాలని ఆదేశించగా కొన్నాళ్లు అక్కడ షాపులు పెట్టుకొని మళ్లీ రోడ్డెక్కాయి.అయినా ప్రధానంగా దృష్టి సారించాల్సిన మున్సిపాలిటీ నోరు మూసుకుంది.ట్రాఫిక్ జాం విషయల్లోనూ,రోడ్ల నిర్వ హిస్తున్న తోపుడు బండ్ల తీరుతో జరుగుతున్న ప్రమాదాల పట్ల దృష్టి సారించక పోవడం గమనార్హం.పట్టణాల్లో రోడ్డు ప్రక్క పాత్‌వేలు నిర్మించాల్సిన ఆర్ అండ్ బి దాని పట్ల చూపకపోవడంతో తోపుడు బండ్ల వాళ్ల ఆడిందే ఆటగా కొనసాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ, మే 7, ప్రభాతవార్త

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయ రైతు పరస్పర సహాయ సహకార సంఘం ఉపాధ్యక్షుడు గన్‌రెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతిలో మండలంలో టాపర్లుగా నిలిచిన పి. శివ కార్తీక్ 10/10, పి. లక్ష్మి ప్రియ 9.8 జిపిఎ సాధించగా వీరికి భూపాలపల్లి ఎమ్యెల్యే గండ్ర సత్యనారాయణ రావు నగదు అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 10 జిపిఎ సాధించిన విద్యార్థికి నగదు 5000, రెండో స్థానంలో ఉన్న విద్యార్థికి 3116 అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్యెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఇలాగే చదివి మంచి ఉద్యోగం సంపాదించాలని తల్లిదండ్రులకు, గురువులకు పేరు సంపాదించి పెట్టాలని అన్నారు.



ఓడిపోయిన కూడా భయపడకుండా మళ్లీ ప్రయత్నించి ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. నేను రెండుసార్లు ఎమ్యెల్యేగా పోటిచేసి ఓడిపోయిన మూడోసారి మళ్లీ పోటీ చేసి అధిక మెజార్టీతో గెలిచానని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి గౌరవ అధ్యక్షులు లక్ష్మిపతి, కుందూరు రవీందర్ రెడ్డి, కమిటి సభ్యులు శంకర్, విజేందర్ రెడ్డి, ఆది రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ గాజర్ల తిరుపతి గౌడ్, ప్రధానోపాధ్యాయులు రజిని కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళణం

నార్కట్‌పల్లి, మే 7 ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళణం మంగళవారం నార్కట్‌పల్లిలో జరిగినది.వారంతా తమ మిత్రులనను కలిసి అలనాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకుని ఆటపాటలతో ఆనందోత్సాహాలతో గడిపారు.తమ తమ జవితాలలో ఎదుర్కొన్న సమస్యలు, సాధించిన విజయాలను, పాఠశాల తమకు నేర్పిన విద్యతో ముందుకు సాగిన విషయాలను తమ మిత్రులతో పంచుకున్నారు.ఇన్ని సంవత్సరాల తరువాత ఈ విధంగా కలవడం ఎంతో



ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.అందరినీ ఒక వేదికపైకి తేవడానికి కృషి చేసిన నిర్వాహకులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రామోజు నాగాచిరి, బొడిగ స్వామి, మిర్యాల రఘువరణ్, ఎన్.శంకర్, ఇ.శేఖర్, జ్యోతి, మాధవి, బింగి శ్రీను, శ్రీకాంత్, శ్రవణ్ కుమార్, నర్సింహ్మా, ఐలేను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### -ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి

చెన్నారావుపేట, మే 7, ప్రభాతవార్త

ప్రతి ఒక్క ఓటరు ప్రజాస్వామ్యం మనకు అందించిన ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని ఆశాజ్యోతి మండల సమైక్య అధ్యక్షురాలు కద్దూరి హైమ, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్‌లు అన్నారు. మంగళవారం గ్రామీణ పేదిరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో గ్రామ సంఘ అధ్యక్షులకు క్షేత్రస్థాయి సిబ్బందికి వారు ఓటు హక్కుపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వికలాంగ, వయోవృద్ధుల మండల సూపర్వైజర్‌గా విధులు నిర్వహిసునతన్నామని, ఇందులో భాగంగా గతంలో మాదిరిగా క్షేత్రస్థాయి సిబ్బందిగా వీవోఏలు నిబద్ధతతో పూర్తిస్థాయిలో పనిచేసి 100 శాతం వయోవృద్ధుల వికలాంగుల ఓటింగ్ సరళిని పెంచే విధంగా కృషి చేయాలన్నారు. వయోవృద్ధులు, వికలాంగులు ఎవరిపై ఆధారపడకుండా ఓటు వేసే విధంగా ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఏర్పాటు చేస్తున్న రవాణా సౌకర్యము, వీల్ చైర్ సౌకర్యాన్ని అందిస్తూ,



వీవోఏలు విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, సుజాత, స్వరూప, వివిధ గ్రామాల ప్రతినిధులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, మంజుల, శ్రీలత, క్షేత్ర స్థాయిసిబ్బంది అస్మా, సుధా, మంజుల, ఐలయ్య, శ్యామ్, కుమారస్వామి, సమైఖ్య సిబ్బంది రజిత ఉమా తదితరులు పాల్గొన్నారు

# నాగమ్మ మృతి పట్ల సంతాపం

### తెలిపిన సత్తయ్య



**నార్కట్‌పల్లి, మే 7 ప్రభాతవార్త** మండలంలోని చౌటబావి గ్రామానికి చెందిన కళ్ళెం నాగమ్మ అకాల మరణం చెందారు.మండల మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య మంగళవారం ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నాగమ్మ మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు.ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ గౌడ్, బూత్ ఇంచార్జ్ మట్టపల్లి నాగరాజు, నాయకులు జాల సైదులు, తొల్సూరి నరసింహ తదితరులు ఉన్నారు.

# గ్రామదేవతల ఆలయాల నిర్మాణాలకు విరాళాలు

నార్కట్‌పల్లి, మే 7 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఇటీవలి పునర్‌నిర్మిస్తున్న ఐదు గ్రామ దేవతల ఆలయాలకు తమ వంతు సహకారంగా భక్తులు విరాళాలను అందించి ఆలయాల నిర్మాణాలకు సహకరిస్తున్నారని ఆలయాల కమిటి సభ్యులు అన్నారు.చిప్పలపల్లి గ్రామానికి చెందిన బండ సాగర్ రెడ్డి లక్ష రూపాయలు, హైద్రాబాదు అంబర్‌పేట మాజి సర్పంచ్ పాడి వెంటయ్య(పి.ఆర్.గాంధి) లక్ష రూపాయల విరాళిన్ని అందజేసినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు ఐతరాజు యాదయ్య, సట్టు సత్తయ్య, రాధారపు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్లు పగలకొట్టి విలువైన కాపర్ కోర్ అపహరణ

పాలకవీడు మే 7 ప్రభాతవార్త



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పగులకొటి ్ట విలువైన కాపర్ కోర్‌ను దుండగులు అపహరించుకుపోయారు. ఈ ఘటన పాలకవీడు మండలపరిధిలోని సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రం నుండి నేరేడుచర్ల వెళ్లే మార్గంలో ప్రధాన రహదారి వెంట రైతులకు సంబంధించిన వ్యవసాయ విద్యుత్ 25 కెవిఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పగులకొట్టి ఉండటాన్ని గుర్తించారు. ఏబి స్విచ్ బంద్ చేసి వైర్లు కత్తిరించి దిమ్మలపై నుండి విద్యుత్ ట్రాన్ ్స ఫార్లర్లన కింద పడవేసి వాటి లోపల ఉండే విలువైన సామాగ్రిని అపహరించుకుపోయినట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు, విద్యుత్ అధికారులకు సమాచారం అందించామన్నారు. ఆయా శాఖల అధికారులు ఘటనాస్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ ఎనిమిది రోజులు బంద్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే7,ప్రభాతవార్త

వ్యవసాయ మార్కెట్‌కు ఎనిమిది రోజుల బంద్ ప్రకటించినట్లు మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ వారం రోజులు వర్షం వచ్చే సూచన ఉండడం, ఎండ తీవ్రత, మహాలీ సమస్య ఉన్నందున ఈ నెల 7నుండి 14వ తేదీ వరకు 8రోజులు మార్కెట్‌ను బంద్ చేస్తున్నట్లు తెలిపారు. తిరిగి ఈ నెల 15వ తేదీన బుధవారం క్రయ విక్రయాలు జరుగుతాయన్నారు. ఇట్టి విషయాన్ని రైతులు గమనించి తమ సరుకును తీసుకొచ్చి ఇబ్బందులు పడరాదని సూచించారు.

# అంధులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**అన్ని కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు**

**ప్రభాతవార్త, సూర్యాపేట:** అంధులు కూడ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని (ఎఫ్11) కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటు వినియోగం పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13 తేదీన జరిగే ఓటింగ్ సందర్భంగా అంధులకు జిల్లా వ్యాప్తంగా ఓటును వినియోగించుకునేలా ప్రతి పోలింగ్ కేంద్రంలో బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ పేపర్ అలాగే ఈవీఎం మిషన్ పై కూడా బ్రెయిలీ లిపి ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. జిల్లాలో అంధులు, దివ్యాంగులు అందరు తమ యొక్క ఓటు హక్కును నూరు శాతం వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో అంధులు 2193 మంది ఉన్నారని ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించేలా అన్ని కేంద్రాల్లో సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. జిల్లాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో దివ్యాంగులు 96.51 శాతం, ఒక్క తుంగతుర్తి నియోజకవర్గంలో 98.21 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. స్వీప్ కార్యాచరణలో భాగంగా అంధులు మరియు వికలాంగులు అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. దివ్యాంగులకి ప్రభుత్వం ఉచిత రవాణా, వికలాంగులకి (అంధులకి) పోలింగ్ బూత్ వద్ద వీరికి సహాయపడేలా వాలంటీర్లు నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వి.వెంకటరమణ, బ్రెయిలీ లిపి ట్రైనర్ శ్రీనివాస్, సీడీపీఓలు, కిరణ్మయి, శ్రీవాణి, సాయిగీత, పారిజాత, రూప, హేమ, అంధుల సంక్షేమ ప్రెసిడెంట్స్ వెంకటయ్య, ఉపేంద్ర జిల్లాలోని అంధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేయడం మన ప్రాథమిక బాధ్యత



**ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమంతు కే.జెండగే**

**భువనగిరి ప్రభాతవార్త:** ఓటు వేయడం మన ప్రాథమిక బాధ్యత అని, మే 13న పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాల్‌లో యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటరు చైతన్యం కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.. ఓటు వేయడం మన ప్రాథమిక బాధ్యత, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజున అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. ఎన్నికల కమిషన్ సూచించిన 12 రకాల గుర్తింపు కార్డులు అంటే ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఫోటోతో కూడిన బ్యాంక్ పాస్ బుక్, పోస్టాఫీసు పాస్ బుక్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పబ్లిక్ సెక్టార్లలో పనిచేసే ఉద్యోగి గుర్తింపు కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ బుక్, ఆర్‌జిఐ, ఎన్‌పిఆర్ క్రింద పంపిణీ చేసిన స్మార్ట్ కార్డు, ఎంపీలు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలకు అధికారికంగా విడుదల చేసిన గుర్తింపు కార్డులు పోలింగ్ కేంద్రంలో చూపించి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. సలహాలు, సూచనల కోసం ఓటరు సహాయ కేంద్రం టోల్ ఫ్రీ నెంబరు 1950 వినియోగించు కోవాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 13వ తేదీ పోలింగ్ రోజున ఒక గంట ఎన్నికల సమయాన్ని పొడిగించిందని ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ సమయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ ప్రచార కార్యక్రమాల నోడల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, వివిధ విభాగాల నోడల్ అధికారులు, యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శివలింగం, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీని తనిఖీ చేసిన డీపీవో

*నడిగూడెం,మే07, ప్రభాతవార్త :*

స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి సురేష్ తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనులు సక్రమంగా అమలు జరుగుతున్నాయా లేదా తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లింపు విషయమై అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఏమైనా వేతనాలు ఉంటే చెల్లించాల్సిందిగా పంచాయతీ కార్యదర్శిని ప్రత్యేకాధికారిని ఆదేశించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వరికొయ్యలకు నిప్పు పెడితే నష్టం

*నడిగూడెం,మే07, ప్రభాతవార్త :*

వరికొయ్యలకు నిప్పు పెడితే నేలకు ఊహించని భారీ నష్టం జరుగుతుందని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం.గోపి అన్నారు. మండల కేంద్రమైన నడిగూడెంలో రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. నేలసారంతో పాటు నేలకు మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతాయని అన్నారు. వరికొయ్యలకు నిప్పు పెట్టడంతో పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. వరి మొదళ్ళలో నత్రజని, భాస్వరం, పొటాషియం ఉంటాయన్నారు. మొదళ్ళను కాల్చడంతో నేలలో కలవకుండా మంటలకు నాడిపోతాయని అన్నారు. నేలకు కోతకు గురవుతుందని అన్నారు. కాలుష్యం ఏర్పడుతుందని, గడ్డిని తినే కీటకాలు, పశువులకు ఆహార కొరత ఏర్పడుతుందని, అగ్నిప్రమాదాలు సంబవిస్తాయని అన్నారు. రైతులు వరికొయ్యలకు నిప్పు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# గాలి దుమ్ముతో గాబర పడుతున్న రైతులు

*మునగాల ప్రభాతవార్త:*

గాలి దుమ్ముతో గాబర్ పడుతున్న రైతులు సంఘటన మునగాల మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మునగాల మండలంలో గత రెండు రోజులుగా గాలి దుమ్ములు భారీగా వీచటంతో మామిడి తోట రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గాలి బీభత్సవంతో మామిడికాయల రాలి నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఇప్పటిదాకా పెట్టిన పెట్టుబడులు కూడా వస్తాయా రావా అని కలత చెందుతున్నారు. ఆరుగాలం పడిన శ్రమ ఆర్థిక పెట్టుబడి నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# యాదాద్రిలో భారీ ఈదర గాలులతో కూడిన వర్షం







**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ఈదరగాలుల ప్రభావంతో కొండపైన డార్మెట్రీ హాల్ పరిధిలో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు ఎగిరి పడడంతో ఆలయ ప్రాంతంలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలపై పడి సుమారు కొన్ని ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయి.. యాదాద్రిలో ఈదర గాలుల బీభత్సానికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ పరిధిలో ఏర్పాటు చేసిన చలవ పందిర్లు రేకులు ఒక్కసారిగా కుప్పకూలాయి. భారీ ఈదరగాలుల ప్రభావానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారలు ఎస్పీఎఫ్ సిబ్బంది భక్తులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ సురక్షితమైన ప్రాంతాలకకు పంపిస్తూ స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాటు చేశారు. ఈదరగాలుల ప్రభావంతో చలవ పందిర్లపై ఏర్పాటు చేసిన తడకలు, రేకులు గాలిలో తేలుతూ కుప్పకూలాయి. అప్రమత్తమైన అధికారులు ప్రమాదాలు జరగకుండా భక్తులను సురక్షితమైన ప్రాంతాలకు పంపిస్తూ స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాటు చేశారు... కాగా ఈదరగాలుల ప్రభావానికి కొండపైన బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫ్యాన్లు వంగిపోయాయి. శివాలయం ప్రాంతంలో ఏర్పాటు చేసిన చలువ పందిర్లు కూలిపోయాయి. డార్మెంటరీ హాల్ నూతనంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు కూలిపోయింది. ఆలయ పురవీధులలో ఏర్పాటు చేసిన చలువ పందిర్లు కుప్పకూలాయి. ఈ వర్షా ప్రభావంతో భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆలయ అధికారులు భక్తులని అప్రమత్తం చేశారు.



